ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 16, జూన్ 2023

# పటేల్ నగర్ చౌరస్తా నుంచి బస్సును తిరిగి తిప్పండి...

## ఆర్టీసీ అధికారులను కోరిన బీజేపీ నాయకులు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 16 :** అంబర్‌పేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాగ భూషణంచారి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఉప్పల్ డిపో ఆర్టీసీ అధికారులను ఇయ్యాల కలిశారు. కొరోనా కాలం అనంతరం అంబర్ పేట పటేల్ నగర్ నుండి నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసులను నిలిపేశారని అధికారులకు తెలిపారు.

రద్దు చేసిన బస్సులను వెంటనే తిరిగి నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతి పత్రం అందజేశారు. బీజేపీ నాయకులు జి.ఆనంద్ గౌడ్, భిక్షపతి, యశ్వంత్, ఈశ్వర్, వెంకటస్వామి, తిరుపతి గుప్త, మనోజ్ యాదవ్ తదితరులు ఉన్నారు





ఈనెల 22 నుంచి బోనాల పండుగ.. ముస్తాబవుతున్న భాగ్యనగర్

2



నగరానికి రాష్ట్రపతి.... బేగంపేటలో స్వాగతం పలికిన సీఎం కేసీఆర్..

2



విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై గవర్నర్ తమిళిసై సీరియస్..

2



గోల్నాక వార్డు కార్యాలయం ప్రారంభోత్సవ వేదికపై మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



మంత్రి కేటీఆర్‌కు పూల బోకే ఇచ్చి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

## నేటి నుంచి అందుబాటులోకి

# జీహెచ్ఎంసీ సరికొత్త పాలన

- అధికారులను ప్రజలకు చేరువ చేసేందుకే కొత్త విధానం
- కాచిగూడలో కొత్త వార్డు ఆఫీస్
- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి ప్రారంభించిన మంత్రి కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 16:** జీహెచ్ఎంసీ తన స్వరూపాన్ని మరోసారి మార్చుకోనున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. నేటి నుంచి సరికొత్త పాలన అందుబాటులోకి వస్తున్నదని చెప్పారు.

గోల్నాకలో వార్డు కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్?తో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..జీహెచ్ఎంసీలో వార్డు కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. పౌర సమస్యల పరిష్కారంలో నగర వాసులకు మరింతగా చేరువయ్యేందుకు ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేసిందన్నారు. వార్డు అధికారితో పాటు మొత్తంగా వార్డులో 10 మంది చొప్పున 150 వార్డులలో 1500 మంది అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండనున్నారు. దీంతో ప్రజా సమస్యలు అక్కడిక్కడే పరిష్కారం అవుతాయని చెప్పారు. సమస్యలు ఎంత సమయంలో పరిష్కారం చేయాలనే సిటిజన్ చార్టర్?ను కూడా వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదో వసంతంలోకి అడుగుపెడుతున్నామని మంత్రి కేటీఆర్ చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 4 కోట్ల జనాభా ఉన్నదని, అందులో హైదరాబాద్‌లోనే కోటి మందికిపైగా ఉన్నారని తెలిపారు. నగరంలో జనసాంద్రత చాలా ఎక్కువని చెప్పారు. కోటి మందికి సేవలు అందించేందుకు క్షేత్రస్థాయికి పాలనను విస్తరించామన్నారు. అధికారులు ప్రజలకు మరింత చేరువగా ఉండాలని వార్డు పరిపాలన తీసుకొచ్చాని వెల్లడించారు. గ్రామాలలో పంచాయతీ సెక్రెటరీ, ఇతర సిబ్బంది ఉంటారని, చిన్న చిన్న మున్సిపాలిటీలలో వార్డుకొక ఆఫీసర్ ఉంటారని చెప్పారు. మరి కోటికి పైగా జనాభా ఉన్న జీహెచ్ఎంసీలో 35,000 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారు. అందుకోసమే వార్డు కార్యాలయాలు ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డుకు పది మంది సిబ్బంది ఉంటారు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ స్థాయి అధికారి వార్డుకు నేతృత్వం వహిస్తారని చెప్పారు.సమస్యల పరిష్కారం కోసం సర్కిల్ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం సమయాన్ని కూడా ఇచ్చామని తెలిపారు. అందుకోసం సిటిజన్ చార్టర్ ఇచ్చామని చెప్పారు.

జవాబు దారితనం, సుపరిపాలన కోసం వార్డు కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే రాజకీయాలకతీతంగా పనిచేయాలని సూచించారు.



వార్డు కార్యాలయం ప్రారంభ పూజల్లో స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్

వ్యక్తులు అశాశ్వతమనీ వ్యవస్థ శాశ్వతమని చెప్పారు. దేశం మొత్తం మనవైపు చూస్తుందని, ఎవరు వచ్చి ఫిర్యాదు ఇచ్చినా తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ వ్యవస్థను ఉపయోగించుకోవాలన్నారు. జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ వార్డు కార్యాలయాలను మానిటర్ చేయాలని మంత్రి కేటీఆర్ అన్నారు.

ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ....నగర ప్రజలకు మరింత వేగంగా పౌర సేవలను అందించడంతో పాటు సమస్యలను వేగంగా పరిష్కరించాలనే ఆలోచనతోనే వార్డు ఆఫీసుల ను ఏర్పాటు చేశామని అన్నారు. వార్డు ఆఫీసు వ్యవస్థతో జీహెచ్ఎంసీ , ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్, ఎంట మాలజీ తదితర 11 విభాగాలకు చెందిన అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు.

వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. అంతేకాకుండా ఆయా శాఖల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని చెప్పారు. వార్డు స్థాయిలో కార్పొరేటర్లు ఉన్నా అధికార యంత్రాంగం ప్రత్యేకంగా లేకపోవడం వల్ల ఈ వార్డు కార్యాలయ వ్యవస్థను తీసుకువచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు కిశోర్ గౌడ్, కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, కన్నె ఉమారమేశ్ యాదవ్‌తో పాటు పలు శాఖల వార్డు అధికారులు బన్సీలాల్, దివ్య తేజ్, వాణి, పి.వెంకటయ్య, సుమతి, ఎస్ జే శ్రీనివాస్, జి.వికాస్, జానీ పాషా, అశ్వాక్, కేకే రాజుతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వార్డు కార్యాలయాల సేవలను

# సద్వినియోగం చేసుకోవాలి

### - ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 16:** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు వార్డు కార్యాలయాలను ప్రారంభించామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. వార్డు కార్యాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇయ్యాల అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ లో వార్డు కార్యాలయాన్ని స్థానిక కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి ఆయన



ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు మరింత అందుబాటులో పౌర సేవలు ఉండే విధంగా ప్రభుత్వం మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు 150 డివిజన్లో వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అందులో భాగంగా అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో వార్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్యాలయం అధికారులు ప్రదుమన్, అనిల్ రెడ్డి, పద్మ , రాఘవేందర్, మంజుల, లక్ష్మణ్ రావు, ప్రసాద్, నరసింహ, ఆసిఫ్ అలీ, పరమానందం, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 16 :** ఇయ్యాల ప్రపంచవ్యాప్తంగా విడుదలైన 'ఆదిపురుష్' సినిమా ప్రభాస్ అభిమానుల్లో మాంచి జోష్ నింపింది. అంబర్ పేట శ్రీరమణ థియేటర్ లో ఇయ్యాల రిలీజ్ అయింది. ఈ సిన్మాను అంబర్ పేటకు చెందిన హిందూ వాహిని నాయకులు యశ్వంత్ తదితరులు థియేటర్ దగ్గర సందడి చేశారు.

# ఘనంగా హన్మంతన్న పుట్టిన రోజు వేడుకలు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 16:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్య సభ సభ్యుడు వి.హన్మంతన్న పుట్టిన రోజు వేడుకలు ఇయ్యాల బాగ్ అంబర్ పేటలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి హన్నంతన్న శుభాకాంక్షలు తెలిపారు. హన్మంతన్న పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్.. హనుమంతరావు సతీమణి శ్రీమతి చంద్రకళ చేతులమీదుగా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జ్ఞానేశ్వర్ గౌడ్ , టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్, పి నారాయణస్వామి లక్ పతి, యాదగిరి, జె. సత్తిబాబు. కంటెస్టెడ్ కార్పొరేటర్ శంభుల ఉష శ్రీ శ్రీకాంత్ గౌడ్, అభిజిత్ యాదవ్, షేక్ జమీర్, ప్రభాకర్, బ్లాక్ అధ్యక్షులు కుంకుమ రాజేశ్వరరావు, ఠాగూర్, హరి, తిలక్ సింగ్, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ ఫరీద్, శ్రీధర్ గౌడ్, రవి, లక్ష్మణ్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






# బాగ్ అంబర్‌పేట వార్డు కార్యాలయం ప్రారంభం


**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 16:** గ్రేటర్ వ్యాప్తంగా ప్రారంభమైన వార్డు కార్యాల యాల్లో భాగంగా ఇయ్యాల బాగ్ అంబర్ పేట డివిజన్ వార్డు కార్యాలయం వాంబే కాలనీలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బి.పద్మ వెంకటరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజీపీ అధికార ప్రతినిధి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా . బిజెపి వెంగళరావు నగర్ డివిజన్ ఇంచార్జ్ ఏడెల్లి అజయ్ కుమార్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్లుండి అంబర్ పేట డివిజన్ వంజరి సంఘం సమావేశం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 16:** ఎల్లుండి ఆదివారం 18న ఉదయం 9 గంటలకు న్యూ పటేల్ నగర్ కమ్యూనిటీ హాల్ లో అంబర్ పేట డివిజన్ వంజరి సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు లవంగు ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సంఘం సభ్యులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
జనరల్ న్యూస్ | శుక్రవారం 16, జూన్ 2023


### వార్డు ఆఫీసులతో ప్రజల పనులు అవుతాయన్న
# నమ్మకం లేదు: ఎమ్మెల్యే రాజాసింగ్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:** వార్డు ఆఫీసుల వల్ల ప్రజలకు పనులు అవుతాయన్న నమ్మకం తనకు లేదని గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అభిప్రాయపడ్డారు. ఇయ్యాల ప్రారంభమైన వార్డు కార్యాలయాల్లో పది రోజుల తరువాత ఒక్క వ్యక్తి కూడా ఉండరని విమర్శించారు. ప్రజా ధనం ఏ విధంగా ప్రభుత్వం వృధా చేస్తుందో అర్థం చేసుకోవచ్చునని ఆరోపించారు. మరోవైపు బక్రీద్ సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి ఆవులు, ఎద్దులను అక్రమంగా హైదరాబాద్?కు తరలిస్తున్నారని రాజాసింగ్ మండిపడ్డారు.

### ఈనెల 22 నుంచి బోనాల పండుగ..
# ముస్తాబవుతున్న భాగ్యనగర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణలో చారిత్రక ప్రసిద్ధిగాంచిన ఉత్సవం లష్కర్ బోనాల జాతర. ప్రతీయేటా ఆషాడమాసంలో అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ ప్రజలు పండగ చేస్తుంటారు. ముఖ్యంగా సికింద్రాబాద్, హైదరాబాద్ జంట నగరాల్లో బోనాల పండుగ చాలా ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సం బోనాల పండుగకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ యేడు ఆషాడమాస బోనాలకు హైదరాబాద్ మహానగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. నగరంలోని ప్రధాన అమ్మవారి ఆలయాలను సమీక్షించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ నెల 19 నుంచి 21 వరకు బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం జరుగనుంది. అనంతరం 22వ తేదీ నుంచి జులై 20 వరకు భాగ్యనగరంలో ఆషాడమాస బోనాల ఉత్సవాలు జరుగనున్నాయి. ఈనెల 22న గోల్కొండ జగదాంబిక అమ్మవారికి రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో తొలిబోనం సమర్పించనున్నారు. జులై 9న సికింద్రాబాద్



ఉజ్జయిని మహంకాళి జాతర, జూలై 10న రంగం కార్యక్రమం ఉంటుంది. జులై 16న లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారికి బోనాలు జరుగనున్నాయి. జులై 20న చివరి బోనంతో నగరంలో బోనాల ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందే.

### నగరానికి రాష్ట్రపతి.... బేగంపేటలో
# స్వాగతం పలికిన సీఎం కేసీఆర్..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:** బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో ఆహ్వానించారు. గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డి కూడా స్వాగతం పలికారు.

సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎంపీలు సంతోష్ కుమార్, వెంకటేశ్ నేత, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్‌తో పాటు పలువురు రాష్ట్రపతికి స్వాగతం పలికారు.

ద్రౌపది ముర్ము విమానాశ్రయం నుంచి నేరుగా రాజ్‌భవన్‌కు చేరుకొని, రాత్రికి అక్కడే బస చేస్తారు. శనివారం ఉదయం



దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిర్వహించే కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు రివ్యూయింగ్ ఆఫీసర్‌గా హాజరవుతారు. పరేడ్ అనంతరం తిరిగి ఢిల్లీకి వెళ్లిపోతారు.



### ఒకే రోజు
# రూ. 3వేల కోట్లు...
## రైతుల ఖాతాలకు బదిలీ చేసిన ప్రభుత్వం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:** సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ యాసంగిలో రైతాంగానికి సంపూర్ణంగా అండగా ఉండి, పకృతి వైపరీత్యాలకు ఎదురెళ్లి ధాన్యం సేకరణ చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఇవాళ ఒక్కరోజే రైతుల ఖాతాల్లోకి రూ. 3,000 కోట్లు విడుదల చేశామని, మిగతా మొత్తాన్ని సైతం 20వ తేదీకల్లా రైతులకు అందజేస్తామన్నారు మంత్రి గంగుల. ఈ యాసంగిలో నిన్నటి వరకు వరకూ 64.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 11 లక్షల మంది రైతుల నుండి సేకరించామని మంత్రి తెలిపారు. ఈ ధాన్యం విలువ రూ. 13,264 కోట్లు అని పేర్కొన్నారు. అకాల వర్షాల వంటి విపత్కర పరిస్థితులను ముందుగా అంచనా వేసి పది రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా గతంలో కన్నా అధికంగా 7,034 కొనుగోలు కేంద్రాలను తెరిచి రైతు చెంతకే వెళ్లి ధాన్యం సేకరణ చేశామని తెలిపారు. ఇప్పటికే 90 శాతానికి పైగా సేకరణ పూర్తై 6143 కేంద్రాలను మూసివేసినట్లు పేర్కొన్నారు. 18 జిల్లాల్లో సంపూర్ణంగా సేకరణ పూర్తయిందని మిగతా జిల్లాల్లోనూ ఆదివారం వరకూ పూర్తి చేస్తామన్నారు. ఎక్కడైనా ఆలస్యంగా కోతలు చేసిన ప్రాంతాల రైతుల ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోళ్లు చేసేందుకు వీలుగా కలెక్టర్లకు నిర్ణయాధికారం ఇచ్చామన్నారు. గత సీజన్ కన్నా 15 లక్షల మెట్రిక్ టన్నులను అధికంగా సేకరించామని మంత్రి గంగుల తెలిపారు.

### సిట్టింగ్‌లకే సీట్లు ఇచ్చే ధైర్యం
# కేసిఆర్‌కు ఉందా..?
**- రేవంత్ రెడ్డి**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:**
సిట్టింగ్లకే సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఇయ్యాల అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, న్యాయవాది గంగాపురం రాజేందర్, మాజీ జెడ్పిటిసి భీముడు నాయక్ ఇతర బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న



ఎన్నికలలో బిఆర్ఎస్ ఓటమిని ఎమ్మెల్యేల ఖాతాలలో వేసేందుకు కేసీఆర్ డ్రామాలు చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో కేసీఆర్ పదేళ్ల పాలనలో నాశనం చేశారని విమర్శించారు. ఇక కెసిఆర్ అరాచక పాలనను భరించే ఓపిక ప్రజలకు లేదన్నారు. కేసీఆర్ పుట్టకపోయి ఉంటే తెలంగాణ వచ్చేది కాదని అన్న కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు రేవంత్ రెడ్డి. కేటీఆర్ పుట్టక ముందే తెలంగాణ ఉద్యమం పుట్టిందని.. పాలమూరు బిడ్డ చిన్నారెడ్డి ఆనాడు ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు.




### నోరూరించే ఆఫర్.. రూపాయికే గరం గరం చికెన్ బిర్యానీ..
# కానీ ఉందో ట్విస్ట్...?

**ఇయ్యాల్టి న్యూస్, కరీంనగర్, జూన్ 16:** నార్మల్‌గా బిజినెస్ స్టార్ట్ చేసేవాళ్లు.. ఎవరికి ఇష్టమొచ్చిన ఆఫర్లు వాళ్లు ఇస్తుంటారు. ఆఫర్లు ఇవ్వడమనేది.. వారివారి బిజినెస్ ట్రిక్స్‌లో భాగం. ఆఫర్లు ఇచ్చే దగ్గరకు.. కస్టమర్లు కూడా పరుగులు పెడుతుంటారు. అయితే.. ఇప్పుడు ఇదంతా ఎందుకు చెప్తున్నారా అని థింక్ చేస్తున్నారు కదూ.. ఎక్కువగా ఆలోచించాల్సిన పనిలేదులే.. ఇప్పుడు అసలు పాయింట్‌కు వచ్చేద్దాం.. తెలంగాణలోని కరీంనగర్‌లో ఓ రెస్టారెంట్ ఓపెనింగ్ సందర్భంగా.. దాని ఓనర్ బిర్యానీకి సంబంధించి ఓ బంపర్ ఆఫర్ ప్రకటించారు. రూపాయి నోటుకు బిర్యానీ అని ప్రచారం చేశారు. నోటుకు బిర్యానీ ఫ్రీ అని ఫ్లెక్సీలు కూడా ప్రదర్శించారు. ఇప్పుడు.. అంతగా రూపాయి నోటు ఎవరి దగ్గర ఉందిలే అనుకున్న రెస్టారెంట్ ఓనర్‌కు కస్టమర్లు దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. కరీంనగర్‌లో రూపాయ్ నోటుకు బిర్యానీ ఆఫర్‌ను చూసిన కొందరు ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఇంకేముంది.. ఎక్కడెక్కడో దాచుకున్న రూపాయి నోటుకు దుమ్ముదులిపారు కరీంనగర్ పట్టణ ప్రజలు. రూపాయ్ నోటును చేతబట్టుకుని కొత్త రెస్టారెంట్ దగ్గర వాలిపోయారు. మధ్యాహ్న సమయానికంటే ముందే బిర్యానీ ప్రియులు రూపాయ్ నోటుతో ఆ రెస్టారెంట్‌కు క్యూ కట్టారు. చవకగా బిర్యానీ వస్తుండడంతో ఎండను సైతం లెక్క చేయకుండా జనాలు బారులు తీరారు.

ఎండను కూడా లెక్కచేయకుండా జనం ఎగబడడంతో రెస్టారెంట్ యాజమాన్యం షట్టర్ క్లోజ్ చేసుకోవాల్సి వచ్చింది. దాంతో.. బిర్యానీ ప్రియులు.. కొద్దిసేపు ఎండలో పడిగాపులు కాశారు. మధ్యలో కాస్త తోపులాట కూడా జరిగింది. దీంతో డోర్స్ క్లోజ్ చేసిన రెస్టారెంట్ సిబ్బంది.. రూపాయి నోటు తెచ్చునవారికి.. కౌంటర్ ఏర్పాటు చేసి పార్శిల్ రూపంలో బిర్యానీ అందజేశారు. మొత్తంగా.. రూపాయ్ నోటుకు బిర్యానీ దక్కించుకున్న వారు నోరూరించుకుంటూ ఇంటికి వెళ్తే.. ఓనర్ మాత్రం.. జనం తాకిడికి షాక్ అయ్యారు.

### భారీ లాభాలతో
# ముగిసిన స్టాక్ మార్కెట్‌లు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ , జూన్ 16:** దేశీయ స్టాక్ మార్కెట్‌లు ఇయ్యాల భారీ లాభాలతో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ పాయింట్లు లాభపడి 63,384 వద్ద ముగియగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 137 పాయింట్ల లాభంతో 18,826 వద్ద ముగిసింది. ఇవాల్టి ట్రేడింగ్ ప్రారంభం నుంచి మార్కెట్‌లలో పాజిటివ్ ట్రెండే కనిపించింది. ఇవాల్టి ట్రేడింగ్‌లో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ , ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ , బజాజ్ ఫిన్‌సర్వ్ , డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ , టైటాన్ కంపెనీ సూచీలు లాభాలు మూటగట్టుకుని టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. అదే సమయంలో విప్రో , బజాజ్ ఆటో , టీసీఎస్ , బీపీసీఎల్ , ఓఎన్‌జీసీ సూచీలు టాప్ లూజర్స్‌గా ఉన్నాయి.




### విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై
# గవర్నర్ తమిళిసై సీరియస్..
**నివేదిక ఇవ్వాలని ఆదేశం..**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:** బాసర ట్రిపుల్ ఐటీలో వరుస ఆత్మహత్యలపై గవర్నర్ తమిళిసై ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంపై జోక్యం చేసుకోవాలని వీసీని కోరారు గవర్నర్. యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ తీసుకుంటున్న చర్యలపై 48 గంటల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆత్మహత్యల్లాంటి తీవ్ర చర్యలకు పాల్పడొద్దని, సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు గర్నవర్ తమిళిసై. ఇదిలాఉంటే.. బాసర ట్రిపుల్ ఐటీలో వరుస ఆత్మహత్యలు కలకలం రేపుతున్నాయి. రెండు, మూడు రోజుల్లోనే బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఇద్దరు విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. విపక్షాలు కూడా యూనివర్శిటీ పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.



### ఈ నెల 19న శ్రీవారి ఆర్జిత సేవా
# టికెట్ల కోటా విడుదల

**ఇయ్యాల్టి న్యూస్, తిరుపతి, జూన్ 16:** తిరుమల తిరుపతి దేవస్థానం షెడ్యూల్ ప్రకారం శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సెప్టెంబర్ నెల కోటాను ఈ నెల 19వ తేదీన విడుదల చేయనున్నట్లు టీటీడీ ప్రకటించింది. సెప్టెంబర్ మాసానికి సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టాదళ పాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్‌లైన్ లక్కీ డిప్ కోసం జూన్ 19న ఉదయం 10 గంటల నుంచి 21వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకరణ సేవ టికెట్లను జూన్ 22న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ నెల కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకరణ సేవ వర్చువల్ సేవల కోటాను, వాటికి సంబంధించిన దర్శన టికెట్ల కోటాను జూన్ 22న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. సెప్టెంబర్ నెల అంగ ప్రదక్షిణం టోకెన్లను జూన్ 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. ఆగస్టు 27 నుంచి 29వ తేదీ వరకు జరగనున్న పవిత్రోత్సవాల సేవా టికెట్ల కోటాను ఈ నెల 22న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. భక్తులు ఈ విషయాలను గమనించి సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని టీటీడీ అధికారులు సూచించారు. టికెట్ల బుకింగ్ కోసం www.tirupatibalaji.ap.gov.in అనే వెబ్‌సైట్‌ను లాగిన్ అవొచ్చు.



### టీఎస్‌ఆర్టీసీ మరో గుడ్‌న్యూస్..
# ఇకపై ఎవరికైనా స్పెషల్ ఆఫర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణ ఆర్టీసీ రాష్ట్ర ప్రజలకు తీపికబురు చెప్పింది. నగరాల్లో మాత్రమేకాకుండా గ్రామీణ ప్రయాణికు కూడా ప్రత్యేక ప్రయాణ సౌకర్యం కల్పించింది. ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు టీ9 టికెట్‌ను తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో 'టీ-9 టిక్కెట్' పోస్టర్‌ను టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ శుక్రవారం (జూన్ 16) ఆవిష్కరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇప్పటికే టీ-24, టీ-6, ఎఫ్-24 టికెట్లను టీఎస్ఆర్టీసీ అందుబాటులోకి తీసుకొచ్చింది. సిటీలో ఈ టిక్కెట్లకు మంచి స్పందన రావడంతో గ్రామీణ, పట్టణ ప్రయాణికుల కోసం మొదటిసారిగా 'టి-9 టిక్కెట్'ను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవల్సిందిగా టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. ఇతర సందేహాల కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లను 040-69440000, 040-23450033లను సంప్రదించాలని ఆయన సూచించారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## పూటుగ తాగిండు.. కరెంట్ స్తంభం
## ఎక్కి పడుకుండు...సీన్ కట్ చేస్తే..?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** సోషల్ మీడియా విస్తృతి పెరిగిన తర్వాత ప్రతి ఒక్కరూ నెట్టింట కాలక్షేపం చేస్తున్నారు. ఈ సోషల్ మీడియా వినోదం, విజ్ఞానం అందించడమే కాదు చాలా విషయాల్లో జనాలను అప్రమత్తం చేస్తుంది కూడా. తాజాగా అలాంటి వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఓ వ్యక్తి ఏకంగా కరెంట్ పోల్ ఎక్కి స్ట్రీట్‌లైట్ల మధ్య హాయిగా పడుకున్నాడు. ఏం జరిగిందో ఏమో కానీ ఈ వీడియో నెటిజన్లను షాక్‌కి గురిచేస్తోంది. అది చూసి నెటిజన్లు కడుపుబ్బా నవ్వుకుంటున్నారు. అదే సమయంలో ఆందోళన చెందుతున్నారు. మద్యం ఒక వ్యక్తిని ఏ రకంగానైనా మార్చేస్తుంది. పరిమితికి మించి మద్యం సేవించిన వారు తాము ఏ స్థితిలో ఉన్నాం.. ఏం చేస్తున్నాం.. అనే విచక్షణ కోల్పోతారు. తాజాగా ఈ వ్యక్తిది కూడా అదే పరిస్థితి.



## మనిషిని తిన్న షార్క్..
## ఈజిప్ట్ మ్యూజియంలో మమ్మీగా మారింది.. ఎందుకంటే.?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:**
ఓ తండ్రికొడుకులు సముద్రంలో ఈత కొడుతుండగా ఉన్నట్టుండి ఒక షార్క్ వారిపై దాడి చేసింది. తండ్రి కళ్లముందే కుమారుడిపై దాడి చేసి లాక్కెళ్లింది. మొసలి నోటికి చిక్కి క్షణాల్లో ప్రాణాలు కోల్పోయిన కొడుకు మృతదేహాన్ని చూసి ఆ తండ్రి తల్లడిల్లిపోయాడు. సముద్ర తీరంలోనే కుప్పకూలిపోయాడు. కొడుకును తలచుకుని కన్నీరుమున్నీరయ్యాడు. ఈజిప్టును సందర్శించేందుకు వచ్చిన రష్యా కుటుంబంలో జరిగింది ఈ విషాద సంఘటన. ఈ దారుణ ఘటన తర్వాత ఈజిప్ట అధికారులు ఆ షార్క్‌ను పట్టుకున్నారు.. ఆ తర్వాత


షార్క్‌ను మమ్మీ చేసి మ్యూజియంలో ఉంచినట్లు

సమాచారం.
ఈ సంఘటన ఈజిప్టులో జరిగింది. ఇటీవల ఒక రష్యన్ కుటుంబం ఈజిప్టు సందర్శనకు వచ్చింది. సంతోషంగా సాగిన వీరి విహార యాత్రలో తమ కొడుకు మృతి వారి కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటన అనంతరం అక్కడి అధికారులు.. ఆ షార్క్‌ను పట్టి చంపేశారని తెలిసింది. ఆ తర్వాత షార్క్ పొట్టలోంచి శరీరా భాగాలను వెలికితీశారు. ఆ తర్వాత షార్క్ శరీరాన్ని మమ్మీ చేసి ఈజిప్షియన్ మ్యూజియంలో ఉంచినట్టుగా సమాచారం. షార్క్ ఎందుకు అలా ప్రవర్తించింది? అనే కారణాలను గుర్తించేందుకే పరిశోధకులు షార్క్‌ను

## ఈన ఓపికకో దండం..
## 83 ఏళ్ల వయసులో తండ్రైన స్టార్ నటుడు..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** హాలీవుడ్ ప్రముఖ స్టార్, 'ది గాడ్ ఫాదర్' సిరీస్ నటుడు ఆల్ పాసినో 83 ఏళ్ల వయసులో నాలుగో బిడ్డకు తండ్రయ్యాడు. తన 29 ఏళ్ల ప్రేయసి, చిత్ర నిర్మాత నూర్ అల్ఫాల్లా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఈ జంట ధృవీకరించింది.
తమ కుమారుడికి రోమన్ పాసినో అని నామకరణం కూడా చేసినట్లు వెల్లడించింది. ఆల్ పాసినో- నూర్ మధ్య కరోనా సమయంలో పరిచయం ఏర్పడింది.



2022 ఏప్రిల్ నుంచి ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారు. కాగా, ఆల్ పాసినోకు ఇప్పటికే ముగ్గురు పిల్లలు ఉన్నారు. మాజీ ప్రియురాలు, యాక్టింగ్ కోచ్ జాన్ టారెంట్ తో ఓ కుమార్తెకు తండ్రయ్యాడు.
ప్రస్తుతం ఆ కుమార్తె వయసు 33 ఏళ్లు. అనంతరం 1997 నుంచి 2003 వరకు బెవర్లీ డి ఏంజెలో తో కలిసి ఉన్నాడు. వీరిద్దరికీ కవలలు ఆంటోన్, ఒలివియా పుట్టారు .
ప్రస్తుతం వారి వయసు 22 ఏళ్లు. ఇక నూర్ అల్ఫాల్లా గతంలో ప్రముఖ గాయకుడు మిక్ జాగర్, బిలియనీర్ నికోలస్ బెర్గ్రూన్‌తో డేటింగ్ చేసింది.

## ఫ్లైట్ కాక్‌పిట్లో పక్షి..
## పైలెట్‌ను పొడుస్తున్నా..
## రక్తం కారుతూనే నడిపాడు..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:**
ఈ క్వెడార్‌లో ఓ పైలట్ వింత అనుభవాన్ని ఎదుర్కొన్నారు. ఈ సంఘటనలో పెద్ద పక్షి విమానాన్ని ఢీకొట్టింది. కాక్‌పిట్‌లో ఇరుక్కుపోయి విమానం విండ్‌షీల్డ్‌ను దెబ్బతీసింది. ఈ ఘటనతో పైలట్ షాక్‌కు గురి అయ్యాడు. దీనికి సంబంధించిన దృశ్యాలు కూడా కెమెరాలో కొనసాగించడం చెప్పుకోదగిన విషయం. చనిపోయిన పక్షి తన తలపై వేలాడుతున్నప్పటికీ, పైలట్ అంతే ప్రశాంతతో, ఎలాంటి భయం లేకుండా ఫ్లైట్‌ను నడపడం వీడియోలో కనిపిస్తోంది.
భూమి నుంచి 10వేల అడుగుల ఎత్తులో మృత్యువాత పడిన ఆ పక్షిని ఆండియన్



రికార్డయ్యాయి. ఈ భయానక దృశ్యాలు ఇప్పుడు ఆన్‌లైన్‌లో వైరల్ గా మారాయి.
పక్షి ఎగురుతున్న విమానంలోకి దూసుకెళ్లిన తర్వాత ఏరియల్ వాలియంట్‌గా గుర్తించబడిన ఏవియేటర్ రక్తంతో నిండిపోయాడు.
అయినప్పటికీ అతను ధైర్యంగా తన ప్రయాణాన్ని కాండోర్‌గా గుర్తించారు. ఈ జాతి ఒక పెద్ద దక్షిణ అమెరికా కాథర్టిడ్ రాబందు జాతికి చెందినట్టు సమాచారం. అవి "ప్రపంచంలో అతిపెద్ద ఎగిరే పక్షి" అని, గాలిలో 21వేల 300 అడుగుల ఎత్తులో ఎగురుతాయని చాలా మంది నమ్ముతారు.

### ప్రధాని మోదీ అమెరికా
## షెడ్యూల్ ఫిక్స్...
### ఐరాసలో యోగా... వైట్ హౌజ్‌లో దావత్


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు షెడ్యూల్ ఫిక్స్ అయ్యింది. జూన్ 20 నుంచి 25 వరకు ఆయన అమెరికా, ఈజిప్ట దేశాల్లో పర్యటించనున్నట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ వెల్లడించింది. జూన్ 21న న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలకు ప్రధాని నేతృత్వం వహించనున్నట్లు



విదేశాంగ శాఖ తెలిపింది. అమెరికా పర్యటనలో భాగంగా జూన్ 22న ప్రధాని మోదీ వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో భేటీ అవుతారని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది.
అదే రోజు సాయంత్రం అధ్యక్షుడు బైడెన్, ప్రథమ మహిళ జిల్ బైడెన్.. మోదీకి అధికారిక విందు ఇవ్వనున్నారని వెల్లడించింది. దీనికంటే ముందు అమెరికా కాంగ్రెస్ ఉభయ సభలనుద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించనున్నట్లు విదేశాంగ శాఖ తమ ప్రకటనలో వెల్లడించింది. జూన్ 23న అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కలిసి ప్రధానికి ఆతిథ్యమివ్వనున్నారు. అమెరికా పర్యటన నుంచి ప్రధాని నేరుగా ఈజిప్ట వెళ్లనున్నారు. జూన్ 24, 25 తేదీల్లో ఆయన ఆ దేశంలో పర్యటించనున్నారు.

### తిరుపతి జిల్లాలో దారుణం..
## ఇద్దరు కొడుకులను చంపి తల్లి సూసైట్..

**ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, జూన్ 16:** తిరుపతి జిల్లాలో దారుణం జరిగింది. ఓ తల్లి తన ఇద్దరు కుమారులను చంపి చేసి ఆత్మహత్యకు పాల్పడింది. జిల్లాలోని శ్రీకాళహస్తి ఈదులగుంట కాలనీలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కాలనీలో



నివాసముంటున్న శివమ్మ, శివయ్య అనే దంపతులకు ఇద్దరు కుమారులు లోహితే శ్వర్, దేవ ఉన్నారు. గత కొన్నాళ్లుగా వీరిద్దరి మధ్య కుటుంబ కలహాలతో ఘర్షణకు పాల్పడుతున్నారు. ఇయ్యాల తల్లి శివమ్మ తన ఇద్దరు కొడుకులను చంపి ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసు కున్న పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు. భర్త శివయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనకు కుటుంబ కలహాలే కారణమని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

### రాజస్థాన్‌కు భారీ వర్ష సూచన..
## ఆరెంజ్ అలర్ట్ జారీ

**ఇయ్యాల్టి న్యూస్, వెదర్, జూన్ 16:**
అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్‌జాయ్ తుపాను నిన్న అర్ధరాత్రి తర్వాత గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో తీరం దాటింది. తీరం దాటిన సమయంలో ఈ తుపాను గుజరాత్‌లో అల్లకల్లోలం సృష్టించింది. ప్రస్తుతం ఈ తుపాను బలహీనపడిందని వాతావరణ శాఖ తెలిపింది. సౌరాష్ట్ర-కచ్ మీదుగా మధ్యాహ్నం సమయంలో క్రమంగా బలహీనపడినట్లు తెలిపింది. ప్రస్తుతం దక్షిణ రాజస్థాన్‌వైపు కదులుతున్న తుపాను.. సాయంత్రానికి తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో రాజస్థాన్



వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. జూన్ 16, 17 తేదీల్లో రాజస్థాన్‌లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రాజస్థాన్‌లోని బార్మర్, జాలోర్, జైసల్మేర్, జోధ్ పూర్, పాలి తదితర ప్రాంతాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.
తుపాను కారణంగా శుక్ర, శనివారాల్లో బార్మర్-జోధ్ పూర్ మధ్య నడిచే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయాలని రైల్వే నిర్ణయించింది. మరోవైపు లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు. ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో.. జోధ్ పూర్ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలల్లో జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేశారు. మరోవైపు జైసల్మేర్‌లోని డబ్లా గ్రామం నుంచి 100 కుటుంబాలకు చెందిన సుమారు 450 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

### కానిస్టేబుల్‌ను ట్రక్కుతో తొక్కించి...
## బరితెగించిన ఇసుక మాఫియా..

**ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, జూన్ 16:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిని అడ్డుకోవడమే ఆ కానిస్టేబుల్ పాపమైంది. ఇసుక తరలిస్తున్న వ్యక్తి తమను అడ్డుకుంటున్నారన్న కోపంతో ట్రాక్టర్‌ని ఏకంగా కానిస్టేబుల్‌పైకి ఎక్కించాడు. ఈ ఘటనలో పోలీస్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కలబురిగి జిల్లా నిలోగి పోలీస్? స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మైసూర్ చౌహాన్(51) అనే కానిస్టేబుల్‌దుండగుల దుశ్చర్యలో ప్రాణాలు కోల్పోయారు. ఆయన అదే జిల్లాలోని అఫ్జల్‌పూర్ తాలుకాకు చెందిన వారు.
జెవర్గీ తాలుకా నారాయణపూర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం తెలుసుకుని చౌహాన్? తోటి సిబ్బందితో కలిసి ఇసుక మైనింగ్ జరుగుతున్న ప్రదేశానికి వెళ్లారు. వారిని ఆయన ప్రశ్నించగా ట్రాక్టర్ డ్రైవర్ విచక్షణ మరిచి చౌహాన్ మీది నుంచి ట్రాక్టర్ పోనిచ్చాడు. ఈ ఘటనలో కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు. నిందితుడిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఇలా జరగడం బాధగా ఉందని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని కర్ణాటక మంత్రి ఎంసీ సుధాకర్ హామీ ఇచ్చారు. నారాయణపూర్ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణాపై గతంలోనే పోలీసులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఆ ప్రాంతంలోనే కానిస్టేబుల్ చౌహాన్‌కి పోస్టింగ్ ఇచ్చారు.



### ఒకేసారి 41 ఉపగ్రహాలను
## ప్రయోగించిన చైనా...

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:**
లాంగ్ మార్చ్ 2డీ రాకెట్‌ను చైనా ప్రయోగించింది. ఆ రాకెట్ ద్వారా 41 ఉపగ్రహాల ను పంపించింది. దీంతో డ్రాగన్ దేశం కొత్త రికార్డును నెలకొల్పింది.
ఒకే మిషన్‌లో ఆ శాటిలైట్లను పంపడం ఇదే తొలిసారి. షాంగ్జి ప్రావిన్సులో ఉన్న తైయువన్ శాటిలైట్ లాంచ్ సెంటర్ నుంచి రాకెట్‌ను ప్రయోగించారు. లాంగ్ మార్చ్ రాకెట్ సిరీస్‌లో ఇది 476వ ఫ్లయిట్ మిషన్ కావడం విశేషం.కాగా..చైనా ప్రయోగించిన శాటిలైట్లు.. కమర్షియల్ రిమోట్ సెన్సింగ్ సర్వీసులను కల్పించనున్నాయి. ఆ శాటిలైట్లలో 36 జిలిన్-1 సిరీస్‌కు చెందినవి. ఇప్పటి వరకు చైనా మొత్తం 108 జిలిన్-1 శాలిలైట్లను ప్రయోగించింది. తొలిసారి జిలిన్-1 శాటిలైట్‌ను 2015లో చైనా ప్రయోగించింది.
ఆ శాటిలైట్ బరువు సుమారు 420 కేజీలు ఉంటుంది. ప్రస్తుతం ఆ శాటిలైట్ల బరువు కేవలం 22 కిలోలు మాత్రమే. కొన్ని రోజుల క్రితమే చైనా ముగ్గురు వ్యోమగాముల్ని స్పేస్ స్టేషన్‌కు పంపిన విషయం తెలిసిందే.

### టోంగాలో 7.2 తీవ్రతతో
## భారీ భూకంపం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 16:** దక్షిణ పసిఫిక్ మహాసముద్రం లోని టోంగా సమీపంలో ఇయ్యాల భారీ భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 7.2గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. ఈ భూకంపం వల్ల ఆస్తి, ప్రాణ నష్టంపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదు.టోంగాకు నైరుతి దిశలో 280 కిలోమీటర్ల (174 మైళ్ల) దూరంలో 167.4 (104 మైళ్ల) లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపారు. భూకంపం తర్వాత యుఎస్ వెస్ట్ కోస్ట్, బ్రిటిష్ కొలంబియా, అలాస్కాకు సునామీ ముప్పు లేదని యుఎస్ సునామీ వార్నింగ్ సిస్టమ్ తెలిపింది. ఆస్ట్రేలియా బ్యూరో ఆఫ్ మెటియోరాలజీ కూడా ఆస్ట్రేలియాకు సునామీ ముప్పు లేదని తెలిపింది.




Local 2 GlobaL
NEWS
https://epaper.eyyaltynews.com/

## నేను ప్రెగ్నెంట్ అని తెలియగానే
# చరణ్ అలా స్పందించాడు: ఉపాసన

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:** టాలీవుడ్ స్టార్ కపుల్స్ లో రామ్ చరణ్ , ఉపాసన జంట ఒకటి. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట.. 11 ఏళ్ల తర్వాత ఇప్పుడు తొలిసారి తల్లితండ్రులు కాబోతున్నారు. ఉపాసన త్వరలో బిడ్డకు జన్మనివ్వబోతోంది. కాగా, ఉపాసన-రామ్ చరణ్ జంట ఇటీవలె 11వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాసన ఓ ఆంగ్ల పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది.తాను ప్రెగ్నెంట్ అని మొదట చెప్పినప్పుడు చరణ్ స్పందనను ఉప్సీ తాజా ఇంటర్వ్యూలో వెల్లడించింది.





'నాకు ప్రెగ్నెన్సీ వచ్చిందనిపిస్తోంది అంటూ ముందుగా చరణ్ కి చెప్పా. చరణ్ వెంటనే దీని గురించి ఎక్కువగా ఎగ్జైట్ అవ్వొద్దు. ప్రశాంతంగా ఉండు. పరీక్షలు అన్నీ చేయించిన తర్వాత నిర్ధారించుకుందాం అని చెప్పాడు. కన్ఫార్మ్ అయ్యాక ఆయన ఎంతో సంతోషించాడు.





## కైపెక్కించే అందంతో సందడి..
# రష్మీగౌతమ్ లేటెస్ట్ పిక్స్ వైరల్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:
బుల్లితెరపై టాప్ యాంకర్‌గా దూసుకుపోతోంది రష్మి. తనదైన శైలి చలాకీ మాటలతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ భామ తాజాగా తన ఫోటోలను షేర్ చేసింది. అవి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## చూసి ముర్వాలె.....



# స్టన్నింగ్ లుక్స్‌లో కవ్విస్తున్న ఆమ్నా షరీఫ్.. వైరల్‌గా లేటెస్ట్ పిక్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:**
ఆమ్నా షరీఫ్.. తెలుగు తెరకు ఈ బ్యూటీ పెద్దగా పరిచయం లేకపోయినా.. హిందీలో మాత్రం స్టార్ హీరోయిన్ అనే చెప్పాలి. అటు బీ-టౌన్, బుల్లితెరపై పలు సీరియల్స్, సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆమె లేటెస్ట్‌గా రిలీజ్ చేసిన పిక్స్ వైరల్ అయ్యాయి

## రష్మిక మందన్న బాటలోనే శ్రీలీల..
# ఈమె కూడా అదే చేస్తుందా..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:** శ్రీలీల ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తున్న పేరు ఇది. ఇప్పటికే కన్నడ ఇండస్ట్రీ నుంచి రష్మిక టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ హోదాను సొంతం



చేసుకుంది. ఇప్పుడు అదే ఇండస్ట్రీ నుంచి వచ్చిన శ్రీలీల కూడా మన దగ్గర బిజీ హీరోయిన్ గా మారిపోయింది. దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు దర్శకత్వ పర్యవేక్షణ లో తెరకెక్కిన పెళ్ళిసందడి సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ బ్యూటీ. తొలి సినిమాతోనే అందం, అభినయం, చలాకీ తనంతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. సినిమా రిజల్ట్ ఎలా ఉన్నప్పటికీ ఈ అమ్మడికి మాత్రం మంచి పేరు వచ్చింది. పెళ్ళిసందడి సినిమా తర్వాత వెంటనే మాస్ రాజా రవితేజ తో కలిసి ధమాకా సినిమా చేసింది ఈ బ్యూటీ. ధమాకా సినిమా మంచి విజయం సాధించడంతో.. ఈ అమ్మడికి అవకాశాలు క్యూ కట్టాయి.ఇక ఇప్పుడు ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో ఛాన్స్ అందుకుంది ఈ అమ్మడు. త్రివిక్రమ్ దర్శకత్వంలో మహేష్ బాబు నటిస్తున్న గుంటూరు కారం సినిమాలో అవకాశం దక్కించుకుంది ఈ భామ. అలాగే బాలకృష్ణ భగవంత్ కేసరి సినిమాలో నటిస్తోంది. అలాగే యంగ్ హీరోల సినిమాల్లోనూ నటిస్తోంది. నితిన్ 32, వైష్ణవ్ తేజ్ ఆదికేశవ, పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్, రామ్ పోతినేని బోయపాటి సినిమాల్లో నటిస్తుంది. ఇదిలా ఉంటే వరుస సినిమాలు చేస్తున్న ఈ చిన్నది. బాలీవుడ్ కు చెక్కేస్తోందా అన్న అనుమానాలు మొదలయ్యాయి అభిమానుల్లో.. ఎందుకంటే ఇలా కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన రష్మిక కూడా టాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూనే బాలీవుడ్ లో కూడా గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే రష్మిక అక్కడ పలు సినిమాల్లో నటించింది. అలాగే శ్రీలీల కూడా బాలీవుడ్ కు వెళ్తుందా.? అన్నది చూడాలి.

## పవన్ హీరోయిజం జీరోయిజానికి పడిపోతోంది..
# సీఎంగా ఛాన్స్ ఇవ్వాలని ఆర్జీవీ సెటైర్లు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:** ముఖ్యమంత్రిగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ప్రముఖ



దర్శకుడు రామ్ గోపాల్ వర్మ సెటైర్లు వేశారు. ట్విట్టర్ వేదికగా 'పవర్ స్టార్ కన్నీళ్ళతో ఒక్క ఛాన్స్ అంటూ అడుక్కుంటున్నారు. అభిమానులు, కులస్థుల దృష్టిలో ఆయన హీరోయిజం జీరోయిజానికి తగ్గిపోతుంది అంటూ ట్వీట్ చేశారు ఆర్జీవీ. కాగా జనసేన అధినేత పవన్ ప్రస్తుతం వారాహి యాత్రలో బిజీగా ఉంటున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం (జూన్ 15) చేబ్రోలు సభలో ఆసక్తికర కామెంట్లు చేశారు పవన్. 'అసెంబ్లీకి పంపండి. ముఖ్యమంత్రిగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి' అంటూ ప్రజలను అభ్యర్థించారు పవన్. ఇప్పుడీ వ్యాఖ్యలపైనే కౌంటర్ వేశాడు డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ.
ఈ నేపథ్యంలో పవన్ కామెంట్స్‌కి వైసీపీ నుంచి కౌంటర్లు పడుతున్నాయ్. పవన్ కల్యాణ్‌పై ఒక రేంజ్‌లో విరుచుకుపడుతున్నారు వైసీపీ లీడర్స్. అదే సమయంలో డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ సెటైరికల్‌గా కామెంట్లు చేశారు. పవన్ హీరోయిజం జీరోయిజానికి తగ్గిపోతుందంటూ విమర్శలు చేశారు. ఇప్పుడే కాదు ఇటీవల టీడీపీ, జనసేన పార్టీలపై తరచూ విమర్శలు, సెటైర్లు వేస్తున్నారు వర్మ. చంద్రబాబు, పవన్, లోకేశ్‌లను లక్ష్యంగా చేసుకుని ట్విట్టర్ వేదికగా కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల నారా లోకేశ్ యువగళం పాదయాత్రపై స్పందిస్తూ' ఆస్కార్ ఇవ్వాల్సింది ఆర్ఆర్ఆర్ సినిమాకు కాదు.. నారా లోకేశ్‌కు ' అని కామెంట్ చేశారు వర్మ.

## ఆదిపురుష్ సినిమా చూసిన హనుమంతుడు..
# వీడియో వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:** ఆదిపురుష్ జోరు మొదలైంది. థియేటర్‌ల వద్ద జన సంద్రోహం కనిపిస్తుంది. దాదాపు రెండు నెలల



తర్వాత పెద్ద సినిమా రిలీజవడం. అది కూడా రామాయణం వంటి గొప్ప కథ నేపథ్యంలో సినిమా తెరకెక్కడంతో జనాల్లో ఎక్కడలేని హైప్ నెలకొంది. దానికి తగ్గట్లు ట్రైలర్, పాటలు ఓ రేంజ్‌లో అంచనాలు క్రియేట్ చేశాయి. ఇక ఈ సినిమా బృందం ఆదిపురుష్ ప్రదర్శితం అయ్యే అన్ని థియేటర్లలో హనుమంతుడి కోసం ఒక సీటును కేటాయించింది. హనుమంతుడు వచ్చి సినిమా చూస్తాడనే నమ్మకంతో ఇలా ఒక సీటు విక్రయించకుండా వదిలేయాలని నిర్ణయించారు.
కాగా తాజాగా ఆదిపురుష్ ప్రదర్శితమువున్న ఓ థియేటర్‌లోకి వానరం వచ్చింది. అలానే కాసేపు స్క్రీన్ వైపు చూసింది. దాంతో హనుమంతుడి వచ్చి సినిమా చూస్తున్నాడంటూ ఆ థియేటర్‌లోని ప్రేక్షకులు జై శ్రీరామ్ అని నినాదాలు చేశారు. ప్రస్తుతం ఆ వానరం సినిమా చూసిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. రామాయాణం ఇతిహాసం నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు ఓ రౌత్ దర్శకత్వం వహించాడు. ప్రభాస్ రాముడి పాత్ర పోషించగా.. కృతిసనన్ సీతగా కనిపించనుంది. లంకాధిపతి రావణాసురుడి పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కనిపించనున్నాడు.
రెట్రో ఫైల్స్, టీ సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు.

## పుష్ప 2 నుంచి యాక్షన్ సీన్ వీడియో లీక్..
# నదిలో లారీలను చేజ్ చేస్తోన్న పోలీసులు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:**
పుష్ప 2.. దేశవ్యాప్తంగా సినీప్రియులలో క్యూరియాసిటి నెలకొన్న చిత్రం. డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో విడుదలైన పుష్ప మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ మూవీ సెకండ్ పార్ట్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ఇందులో బన్నీ మ్యానరిజమ్, డైలాగ్స్ ఉత్తరాది ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దీంతో ఈ సినిమా కోసం సౌత్ కంటే నార్త్ ఆడియన్స్ ఎక్కువగా వెయిట్ చేస్తున్నారు. కొద్ది రోజులుగా ఈ మూవీ షూటింగ్ జరుగుతుంది. అయితే ఈ సినిమా గురించి సోషల్ మీడియాలో అనేక అప్డేట్స్



చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఈ మూవీ నుంచి యాక్షన్ సీన్ వీడియో లీకైంది. అందులో ఎర్రచందనం లోడ్‌తో నాలుగు లారీలు నదిలో వెళ్తుండగా.. పోలీసులు వాటిని చేజ్ చేస్తూ వెళు న్నారు. అయితే ఇది అవుడ్ డోర్ షూటింగ్ కావడంతో కొందరు అభిమానులు ఆ విజువల్స్ ఫోన్ లో వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేయగా.. ఇప్పుడు ఆ వీడియో తెగ చక్కర్లు కొడుతుంది.ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాలో రష్మిక, సునీల్, అనసూయ, ఫహాద్ ఫాజిల్ కీలకపాత్రలలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

## ఆది పురుష్ మూవీ ఫుల్ రివ్యూ..
# ఓవరాల్‌గా సినిమా ఎలా ఉందంటే..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 16:**
ఆదిపురుష్.. కొన్ని రోజులుగా ఇండియన్ సినిమాలో దీని గురించి చర్చ బాగా జరుగుతుంది. ప్రభాస్ నటించిన ఈ మోడరన్ రామాయణం ఈ జనరేషన్ కు నచ్చిందా లేదా.. అసలు ఈ సినిమా ఎలా ఉంది పూర్తి రివ్యూలో చూద్దాం..
కథ: తండ్రి కోరిక మేరకు రాముడు (ప్రభాస్) జానకి (కృతి సనన్), లక్ష్మణ (సన్నీ సింగ్) సమేతంగా 14 సంవత్సరాల వనవాసానికి బయలుదేరుతాడు. వాళ్లు అడవుల్లో ఉండగా ఒక రోజు సూర్పనక మాటలు నమ్మి రావణుడు (సైఫ్ అలీ ఖాన్) సీతమ్మను అపహరిస్తాడు. ఆ తర్వాత ఆంజనేయుడు (దేవదత్), సుగ్రీవుడు మిగిలిన వానర సైన్యంతో లంకపై దండెత్తి రాముడు సీతను ఎలా వెనక్కి తీసుకొచ్చారు అని వాల్మీకి రాసిన రామాయణం ఆధారంగానే ఈ సినిమాను తెరకెక్కించాడు దర్శకుడు ఓం రౌత్..
**కథనం:** రామాయణంలో కొత్తగా కథ ఏముంటుంది.. అందరికీ తెలిసిందే.. ఇది కొన్ని వందల సార్లు ఇప్పటికే తెరమీద చూసాము. ఇప్పుడు మళ్లీ దీన్ని ఈ జనరేషన్ కోసం ఎంతో మోడ్రనైజ్ చేసి తీశాడు దర్శకుడు ఓం. దానికోసం ఆయన సినిమాటిక్ లీనియన్స్ చాలా తీసుకున్నాడు. వందల ఏళ్లుగా రామాయణం ఉంటే ఇలాగే ఉంటుంది అని ఫిక్స్ అయిన ఒక జనరేషన్ కు.. కాదు ఇంకోలా ఉంటుంది అని చూపిస్తే ఎలా ఉంటుంది.. ఆదిపురుష్ అచ్చంగా అలాంటి సినిమానే. ఇది రామాయణమే.. కానీ పూర్తిగా మోడ్రన్ రామాయణం.. క్యారెక్టర్స్ మాత్రం అవే ఉంటాయి కానీ.. వాటి అప్పియరెన్స్ ఊహించని విధంగా ఉంటాయి. ఈ జనరేషన్ కు తగ్గట్టు రామాయణాన్ని హై రేంజ్ టెక్నాలజీతో చెప్పాలని ప్రయత్నం చేశాడు ఓం రౌత్. కానీ ఎన్నో కోట్ల మంది ఆరాధించే ఒక ఇతిహాసాన్ని కొత్తగా చూపించాలనే ప్రయత్నం చేసినప్పుడు విమర్శలు కూడా తప్పవు. ఈ విషయంలో ఆదిపురుష్ ఎన్నో విమర్శనాస్త్రాలు తట్టుకోవాల్సిందే. ముఖ్యంగా రావణుడి గెటప్ దగ్గర నుంచి ఆయన పాత్రను చిత్రీకరించిన తీరు వరకు.. ఏ ఒక్కటి కూడా మనము జీర్ణించుకోలేము. ఎంత మోడ్రన్ గా తీశామని చెప్పుకున్నా కూడా రావణుడి క్యారెక్టరైజేషన్ భరించలేము. ఆయన ఎంతటి శివ భక్తుడో అందరికీ తెలుసు.. అలాంటి భక్తుడికి సినిమాలో 90% బొట్టు లేకుండా చూపించడం వెనక ఉద్దేశం ఏంటో దర్శకుడుకే తెలియాలి. అంతేకాదు ఇప్పటి వరకు లంక రాజ్యం అంటే మనకు తెలిసిన విజువల్ వేరు. ఈ సినిమాలో మాత్రం లంక మొత్తం కేజీఎఫ్ మాదిరి ఉంటుంది. అక్కడ మనుషులు ఎవరూ ఉండరు.. అందరూ రాక్షసులే ఉంటారు. అలాగే ఇప్పటి వరకు మనం చూసిన రామాయణంలో ఉండే కొన్ని సన్నివేశాలు ఇందులో వేరేలా చూపించారు. వీటన్నింటినీ కూడా కమర్షియలైజ్ అంటారేమో తెలియదు మరి. ఇన్ని మైనస్ లు ఉన్న సినిమాలో కొన్ని పాజిటివ్స్ కూడా ఉన్నాయి. హాలీవుడ్ లో ఎన్ని సూపర్ హీరో సినిమాలు వచ్చినా కూడా మన రామాయణ మహాభారతాల కంటే అవి గొప్పవి కాదు అని ఈ సినిమా చూస్తే అర్థమవుతుంది. రాముడు, హనుమంతుడిని మించిన సూపర్ హీరోస్.. మన ఇతిహాసాల్ని మించిన సూపర్




కథలు ప్రపంచంలో లేరని చూపించారు.. హాలీవుడ్ యాక్షన్ సినిమాలా ఈ రామాయణం ఉంది. ఈ జనరేషన్ పిల్లలకు ఈ రామాయణం బాగా నచ్చుతుంది.
నటీనటులు: ప్రభాస్ రాముడిగా బాగున్నాడు.. దేవుడి కంటే వీరుడిగా చూపించారు. ముఖ్యంగా ఆ క్యారెక్టర్ లో బాహుబలి ఛాయలు ఎక్కువగా కనిపించాయి. సీతగా కృతి సనన్ బాగుంది.. స్క్రీన్ మీద నిండుగా కనిపించారు. రావణుడిగా సైఫ్ అలీ ఖాన్ చాలా కొత్తగా ఉన్నారు.. జీర్ణించుకోలేనంత కొత్తగా కనిపించారు. హనుమంతుడి క్యారెక్టర్ అలరిస్తుంది.. మిగిలిన వాళ్లంతా ఓకే.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838